సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
శుక్రవారం 21 జూన్ 2024
పేజీలు : 10

## ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి : సబితాఇంద్రారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 20): ఎన్నికల్లో ఇచ్చిన హామిలను నిలబెట్టుకోవాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ...

మిగతా 2లో

### ఆరోగ్యవంతమైన సమాజం కోసం

## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్ర వేయించాలి

- రాష్ర ప్రభుత్వం విద్యా, ఆరోగ్యంపై ఎక్కువ ప్రాధాన్యత
- ప్రవేట్ స్కూల్స్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- విద్యార్థులు చదువులో నైపుణ్యత, క్రీడలలో ప్రతిభను చాటాలి
- తెలంగాణా రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 20): ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటుకు ప్రతి విద్యార్థికి నులిపురుగుల నివారణ ఆల్బెండజోల్ మాత్ర వేయించాలని తెలంగాణా రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారము సంగం లక్ష్మి బాయి బాలికల ఉన్నత పాటశాల నందు ఏర్పాటు చేసిన జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవాన్ని పురస్క రించుకొని ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ.. రాష్ర ప్రభుత్వం విద్యా, ఆరోగ్యం పై ఎక్కువ ప్రాదాన్యత ఇస్తుందని, ప్రవేట్ స్కూల్స్ కు దీటుగా ప్రభుత్వపాఠశాలలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.విద్యార్థులు చదువులో నైపుణ్యత, క్రీడలలో ప్రతిభను చాటాలన్నారు.

మిగతా 3లో

### బదిలీపై వెళ్తున్న జిల్లా ఎస్పీ కోటి రెడ్డికి

## ఘనంగా ఆత్మీయ వీడ్కోలు




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 20): జిల్లా పోలీస్ కార్యాలయం లో జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డికి వీడ్కోలు కార్యక్రమం పోలీస్ కావాతుతో, పూల వర్షంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జిల్లా ఎస్పీకి పోలీస్ కవాతు ద్వారా గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలో రిపోర్ట్ చేసినప్పటినుండి ఇప్పటి వరకు ఎలాంటి శాంతిభద్రత సమస్యలు రాకుండా పనిచేయడం జరిగిందన్నారు. జిల్లాలోని హోం గార్డ్ అధికారి నుండి పై స్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరు కలసి, సమయస్ఫూర్తి పని చేయడం వలన జిల్లాలో ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు లేకుండా పని చేసినట్లు తెలిపారు. ఇక ముందు పోలీస్ అధికారులు అందరు కలసి మెలసి పని చేయాలనీ, ఎక్కడికి వెళ్లిన వికారాబాద్ జిల్లాలో పని చేయడం చాలా గౌరవంగా ఉందన్నారు.

మిగతా 3లో

## ప్రజా పాలన సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (జూన్ 20): ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఏవైనా తప్పులు దొర్లినట్లు అయితే ప్రజా పాలన సేవ కేంద్రాల్లో సరి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ప్రజా పాలన సేవ కేంద్రాలను మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయంలో, మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో వివిధ పథకాలకు ప్రజా పాలనలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, కొందరు అర్జీదారులు దరఖాస్తుల్లో తప్పులు పూరించిన యెడల లబ్ధి పొందకుండా ఉన్నారని ఆయన తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా ప్రజా పాలన పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు వీలుగా తప్పులను సరి చేసేందుకు ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గృహ జ్యోతి కింద విద్యుత్ బిల్లు, గ్యాస్ సిలిండర్ కు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అందనట్లు అయితే రేషన్ కార్డు, విద్యుత్ బిల్లు, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు లు, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న రసీదు తో పాటు ప్రజాపాల సేవా కేంద్రాల వద్దకు వెళ్లి తమ దరఖాస్తులో ఉన్న తప్పులను సరి చేసుకొని అర్హులైన అర్జీదారులు ప్రజా పాలన పథకాల ఫలితాలను పొందవచ్చునని కలెక్టర్ తెలిపారు.

## చిన్నారులందరికి నులి పురుగుల మాత్రలు వేయించాలి





### -ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 20) :చిన్నారులందరికి నులిపురుగుల మాత్రలు వేయించాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం చేవెళ్ల మండలం ఊరెళ్ల గ్రామంలోని మహాత్మజ్యోతిరావుబాపులే గురుకుల పాఠశాల విద్యార్థులు అల్బెండోజోల్ మాత్రలను ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ....చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రధాని నరేంద్రమోడీ ప్రతి ఏడాది రెండు విడతల నులిపురుగుల మాత్రలు పంపిణీ కార్యక్రమం చేపడుతుందన్నారు. పిల్లలు పరిశుభ్రంగా ఉండి రోగాల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పిల్లలకు నులిపురుగులు ఉండడం వల్ల ఇలాంటి సమస్యలు వస్తాయని విద్యార్థులకు వివరించారు. అల్బెండజోల్ మాత్రలు వేయడం వల్ల నులిపురుగుల తగ్గిపోతాయన్నారు. నులిపురుగుల నిర్మూలన కోసం 1నుండి 2సంవత్సరాల పిల్లల వరకు 200మిల్లి గ్రాం, మాత్రలు అప్లై బడిన 400మిల్లి గ్రాం మాత్రలను వేయాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, జిల్లా ఉపవైద్యాధికారి దామోదర్‌రావు, ఎంపీపీ మల్గారి విజయలక్ష్మిరమణారెడ్డి, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అనంత్‌రెడ్డి, నాయకులు వైభవ్‌రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యం

## – షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ – నులిపురుగుల నిర్మూలన మాత్రలు పంపిణీ





షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 20) : నులిపురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో నిర్వహించిన నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మీతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆల్బెండజోల్ మాత్రలు తీసుకుని నులిపురుగుల నుంచి రక్షణ పొందాలని ఆయన అన్నారు. 1 నుండి 19 సంవత్సరాల వయస్సు ఉన్న ప్రతి ఒక్కరికీ విధిగా నులిపురుగుల నివారణ మాత్రలను అంధించాలన్నారు. పిల్లలలో నులిపురుగుల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అంధిస్తున్న ఆల్బెండజోల్ మాత్రలను తప్పక వేయాలని అన్నారు. పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకుని నులిపురుగుల భారి నుంచి రక్షణ పొంది ఎనిమియా తదితర జబ్బులు రాకుండా మానసికంగా, శారీరికంగా, సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నారు. అదేవిధంగా వ్యక్తిగత పారిశుద్ధ్యం పట్ల జాగ్రత్త వహించాలని, అంటు వ్యాదులను నివారిస్తు భవితవ్యానికి నాంది పలకాలని అన్నారు. చిన్నారులు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్గనమెని యాదయ్య యాదవ్, బాబర్‌అలీఖాన్, కొంకళ్ల చెన్నయ్య, చెంది తిరుపతి రెడ్డి, కౌన్సిలర్‌లు చెట్ల పావని, గౌస్, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, ఆప్తాల్మిక్ అధికారి శ్రీహరి, సిడిపిఓ నాగమణి, హెల్త్ సూపర్‌వైజర్ చంద్రకళ, మున్సిపల్ కమీషనర్ వెంకన్న, ఎంఈఓ శంకర్ రాథోడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివకుమారి, ఎఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# మణికొండలో కౌన్సిల్ సమావేశం





మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 20)ః మణికొండ మున్సిపల్‌లోని మున్సిపల్ చైర్మన్ నరేందర్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం మణికొండ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్‌లోని వివిధ వార్డులలో సిసి రోడ్డు మరమ్మత్తుల కోసం 88 లక్షలు, కొత్త బిటి రోడ్ కోసం 50 లక్షలు, మ్యాన్ హోల్స్ మరమ్మత్తుల కోసం 106లక్షలు, ఎలక్ట్రికల్ వర్క్‌ల కోసం 45.5 లక్షలు, కమ్యూనిటి హాల్స్ మిగులు కోసం 164లక్షలు, వివిధ అభివృద్ధి పనుల కోసం 2468.5లక్షలు, ఇతర పనుల కోసం 151.9 లక్షలు కేటాయించడం జరిగింది. అనంతరం మున్సిపల్ సిబ్బందికి వర్షాకాలం నిమిత్తం రెయిన్ కోట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, డి.ఈ. దివ్యజ్యోతి, మేనేజర్ రమేష్, ఏఈ. సంజయ్‌కుమార్, టిపిఓ సంతోష్ సింగ్, అకౌంటెంట్ వీరస్వామి, వివిధ శాఖల అధికారులు, కో అప్షన్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నియంత్రణకు చొరవ చూపాలి

## : మేయర్ లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి



గండిపేట్, మేజర్ న్యూస్ (జూన్ 20): చిన్నారుల ఎదుగుదలకు నులిపురుగుల నియంత్రణమందులు వేయాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిలు అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలో చిన్నారులకు నులి పురుగుల ఔషధాన్ని చిన్నారులకు అంగన్వాడీ కేంద్రంలో నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు మాత్రలను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారులకు నులి పురుగుల మందులను అందించి వారి ఎదుగుదలకు సహకరించాలన్నారు. ఈ మేరకు తల్లిదండ్రులు చొరవ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షాపురం టింకు రెడ్డి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# దారి దోపిడి దొంగల బీభత్సం యువకుడికి గాయం





తలకొండపల్లి, తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 20) : మండల కేంద్రం పమీపంలోని దోంగరోడ్డులో బుదవారం రాత్రి దారి దోపిడి దోంగలు వాహన దారులను అడ్డుకొని బీభత్సం సృష్టించారు. తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం వెంకట్రావుపేట్ గ్రామానికి చెందిన బోదాస్ శ్రీకాంత్ 24 సంవత్సరాలు కడ్తాల్‌లో బైక్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. రోజు మాదిరిగా బుదవారం సాయంత్రం పని ముగించుకొని వెంకట్రావుపేట్ గ్రామానికి వెళ్తుండగా సలార్పూర్ గేటు దాటిన తర్వాత అడవి ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు సుమారు 6 నుంచి 8 మంది వ్యక్తులు రోడ్డుకు అడ్డంగా తాడుకట్టి శ్రీకాంత్‌ను అడ్డగించి బలవంతంగా పక్కకు తీసుకెళ్లి బంధించి కొందరు చేతులతో పట్టుకొని మిగతా వాళ్ళు బలవంతంగా అతని దగ్గర ఉన్న డబ్బులు, లాక్కున్నారు. శ్రీకాంత్ దొంగల నుండి తప్పించుకునే ప్రయత్నం చేయగా ఒక వ్యక్తి చాకుతో శ్రీకాంత్‌ను గాయపరిచాడు. అనంతరం శ్రీకాంత్ వద్ద ఉన్న వెండి చైన్, మెబైల్ ఫోన్ తీసుకుని వెళ్ళారని ఎస్సై తెలిపారు. బాధితుడు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. గతంలో ఇదే ప్రాంతంలో కొందరు దుండగులు వాహనా దారులపై దాడి చేయగా వారిని గుర్తించి కేసు నమోద్ చేసి జైలుకు పంపడం జరిగింది. మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు హైదరాబాద్‌కు వెళ్ళాలంటే ఈ రోడ్డు ద్వారనే వెళ్ళాలి కవునా పోలీస్ అధికారులు వెంటనే స్పందించి దారి దోపిడికి పాల్పడ్డ వారికి గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వాహనా దారులు కోరారు.

# జల్ పల్లిలో 6 ఏళ్ల బాలుడి కిడ్నాప్ కలకలం

**▶▶ కేసు నమోదు ▶▶ గంటల వ్యవధిలోని బాలుడి ఆచూకీ కనుగొన్న పహాడీ షరీఫ్ పోలీసులు ▶▶ సురక్షితంగా బాలుడు**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 20):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో 6 ఏళ్ల బాలుడి కిడ్నాప్ కలకలం రేపింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పహాడి షరీఫ్ పోలీసులు గంటల వ్యవధిలోని బాలుడి కేసు ఛేదించి కిడ్నాపర్లను పట్టుకున్నారు. బాలుడిని సురక్షితంగా తల్లి వద్దకు చేర్చారు. పహాడి షరీఫ్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి, ఎస్సై శ్రీనివాస్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ ప్రభుత్వ పాఠశాల దగ్గర నివాసముండే ఏదుల తిరుపతమ్మకు 9 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఆమెకు 6 సంవత్సరాల కుమారుడు, ఒక అమ్మాయి ఉన్నారు. ఆమె గత కొంతకాలంగా తన భర్తతో విడిపోయి తన పిల్లలను చూసుకుంటుంది. ఈనెల 19న సుమారు 7 గంటల సమయంలో ఆమె కుమారుడు సాయి అలియాస్ చిన్ను వయస్సు 6 సంవత్సరాలు. ఇంటి ముందు ఆడుకుంటూ ఉన్నాడు. కొంత సమయం తర్వాత తన కొడుకు సాయి బయట కనిపించలేదు. దీంతో ఆందోళన చెందిన తిరుపతమ్మ తన కుమారుడి గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువులలో వెతికిన ఫలించకపోవడంతో పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు అందుకున్న ఎస్సై శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ గురువారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఇన్స్పెక్టర్ స్పందించి బాలుడి అదృశ్యం సీరియస్ గా తీసుకొని ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు ఆధారంగా కిడ్నాపర్లను పట్టుకున్నారు. అయితే బాలుడిని కిడ్నాప్ చేసింది వరుసకు మేనమామే నని కుటుంబ సభ్యులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి



***మొదటిపేజీ తరువాయి...*** ఆడబిడ్డ పెళ్లి చేసిన తల్లిదండ్రులు అందరికీ ఎన్నో రోజుల నుంచి వేచి ఉన్న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 148 చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని, మహేశ్వరం మండలంలోని 123 మందికి తుక్కుగూడ మున్సిపాలిటీలో 25 మందికి నేడు పంపిణీ చేయడం జరిగిందని. మహేశ్వరం మండలంలోని ఇప్పటివరకు 2500 మందికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. అంతేకాకుండా ఎన్నికల కంటే ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే లక్ష రూపాయలతోపాటు తులం బంగారం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చారు, ఆరు నెలలు అయిన హామీ అమల్లోకి తేలేదని , త్వరితగతిన అట్టి హామీని పూర్తి చేయవలసిన అవసరం ఎంతో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీపీ సునితాఆంధ్యనాయక్, ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్, హెచ్ చంద్రయ్య, అంబయ్యయాదవ్, పాండు , వెంకటేశ్వర్‌రెడ్డి, కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, రాజునాయక్, కౌన్సిలర్లు బాదావత్ రవి నాయక్, రెడ్డిగళ్ల సుమన్, సప్పిడి రాజు, లక్ష్మయ్య యాదవ్, సామేల్ రాజ్, ఎంపీడీవో , తహశీల్ధార్,ఎంఈవో ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీ మున్సిపల్ కార్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



గండిపేట్, మేజర్ న్యూస్ (జూన్ 20): బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో నూతన మున్సిపల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. కార్పోరేషన్ కార్యాలయం నిర్మాణం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన నూతన మున్సిపల్ భవనంను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో రూ.12 కోట్ల రూపాయలు మున్సిపల్ శాఖ మాజీ మంత్రి కేటీఆర్ సహకారంతో నూతన భవనానికి నిధులు మంజూరు చేసుకుని భవనం నిర్మాణం చేసుకున్నామని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో నిధులు కేటాయించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడ్డారని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు మంజూరు చేసి అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన కోరారు. ఆయన వెంట టిఆర్ఎస్ నాయకులు మహేందర్ గౌడ్, సాగర్ గౌడ్, సురేష్ గౌడ్ సాగర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూన్ 20) : పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. గురువారం శామీర్‌పేట మండలం లాల్ గడి మల క్పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవం నిర్వహించారు. కార్య క్రమానికి అతిథిగా విచ్చేసిన విజయ ప్రతాప్ మహారాజ్ గురుజీ పిల్లలకు యోగాధ్యానం ఆవశ్యకతపై అవగాహన కలిగించారు. పిల్లలతో వివిధ ఆసనా లు వేయిస్తూ ఆనంద తాండవం పట్ల అభిరుచి రేకెత్తించారు. ఈ కార్యక్రమం లోనే పదోతరగతి పబ్లిక్ పరీక్షలలో ప్రతిభ కనబరచి పాఠశాల టాపర్లుగా నిలిచిన విద్యార్థినులకు గ్రామ ప్రముఖులు, సంఘసేవకులు చందా నాగభూషణం రూ.10. వేల రూపాయల ఆర్థిక ప్రోత్సాహం అందించారు. ఈ మొత్తాన్ని ప్రధానాచార్యులు ప్రభాకర్ అధ్యక్షతన విద్యార్థులకు అందజేశారు. అందరి క్రియాశీలక భాగస్వామ్యంతో కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహ భరితంగా సాగింది. యోగా గురుజీ యొక్క వ్యక్తిత్వ వికాస భాషణం, చందా నాగభూళణం సేవాభావనను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు ప్రశంసించారు. ఆధ్యాత్మికత, సేవాగుణం అలవరచుకుటే ప్రశాంతమైన జీవితం గడుపవచ్చుని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస్ ప్రభాకర్, గ్రామ పెద్దలు ప్రకాశ్, అవుసుల భానుప్రకాశ్, సురేందర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం ధర పెంపు... ప్రధానికి కృతజ్ఞతలు

### రాష్ట్ర ఎంపీపీ ఫోరం అధ్యక్షుడు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి



ఘట్కేసర్, మేజర్ న్యూస్(జూన్, 20):మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ఎంపీపీ అధ్యక్షుడు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. రైతులకు వరి ధాన్యంపై మద్దతు ధర 2300 తెలిపినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ 65 సంవత్సరాలు పరిపాలనలో 1200 ఉన్న ధరను ప్రధాని నరేంద్ర మోడీ 2300 రూపాయలు పెంచారని తెలియజేశారు.దేశంలోని రైతులకు నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 14 రకాల పంటలకు కేంద్రం ప్రభుత్వం కనీస మద్దతు ధరలు పెంచిందన్నారు. వరికి 117 రూపాయలను పెంచిందని మద్దతు ధర పెంపుతో క్వింటాల్ ధాన్యం ధర 2,300 రూపాయలకు చేరిందని, వరితో పాటు పత్తి, రాగి, మొక్క జొన్న, జొన్నపంటలకు మద్దతు ధర (%మీఖా%)ని పెంచినట్లు కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ వెల్లడించారని తెలియజేశారు.

### బదిలీపైన వెళ్తున్నా జిల్లా ఎస్పీ కోటి రెడ్డికి

# ఘనంగా ఆత్మీయ వీడ్కోలు

***మొదటిపేజీ తరువాయి...***



జిల్లా ఎస్పి ఎన్.కోటిరెడ్డి

ఇన్ని రోజులు జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ కు సహకరించిన జిల్లా ప్రజలు, జిల్లా ప్రజా ప్రతినిధులు , పోలీస్ ఉన్నత అధికారులు, జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్, జిల్లా లోని ఇతర శాఖల అధికారులు మరియు జిల్లా మీడియా మిత్రులకు తన తరుపున కృతజ్ఞతలు అని ఎస్పీ తెలిపారు.

అనంతరం జిల్లా లోని పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ ఎస్పీ పైన జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ఎన్నెపల్లి ఎక్స్ రోడ్డు వరకు పూలవర్షం కురిపించి ఘనంగా వీడ్కోలు పలికారు. జిల్లా ఎస్పీ సేవలకు అభినందిస్తూ పలుగురు ప్రజలు ఎన్నెపల్లి ఎక్స్ రోడ్డు లో జిల్లా ఎస్పీని సన్మానించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీటీసీ అదనపు ఎస్పీ మురళీధర్, వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, పరిగి డిఎస్పి కరుణసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గౌరవ వందనం చేస్తున్న పోలీస్ సిబ్బంది

### ఆరోగ్యవంతమైన సమాజం కోసం

## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్ర వేయించాలి

***మొదటిపేజీ తరువాయి...***



బాలికలు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బాలికల రక్షణ కోసం కంపౌండ్ వాల్ నిర్మాణం, స్కూల్ నందు మౌలిక సదుపాయాలు కలిపించి, హాస్పిటల్స్ ఏర్పాటు చేసి వికారాబాద్ జిల్లా ను అభివృది పథంలో ఉండేలా చేస్తామన్నారు. విద్యార్థులు అందరు విద్యలో ముందుండాలని , ఫుడ్ విషయం లో ఏవైనా సమస్యలు ఏర్పడితే అధికారుల దృష్టికి తెవాలన్నారు. నులి పురుగుల వల్ల ఎదురయ్యే ఆరోగ్యపరమైన సమస్యల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించుకోవాలని అన్నారు. సంవత్సరం లో రెండుమార్లు ఈ మాత్రలు వేస్తారని, జిల్లాలో 1-19 వయస్సు గల చిన్నారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ ,బిసి, మైనారిటీ హాస్టల్ లలో, గురుకులాలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని సూచించారు. ఈ రోజు మిస్సయిన వారికి తిరిగి 27వ తేదీన కచ్చితంగా మాత్రలు వేయించాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధ, క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు అందరు బాగా చదువుకొని రాజకీయంగా, అధికారిగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్పీచ్ ఇవ్వగా ఉపాధ్యాయులను, పిల్లలను అభినందించారు. మున్సిపల్ చైర్మెన్ మంజుల రమేష్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు తప్పని సరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని, చదువుతో పాటు చేతులు సుబ్రపరుచుకోవడం ,పరిసరాల పరిసుభ్రత పాటించాలని, బాలికలు అందరు మాత్రలు వేసుకొని ఆరోగ్యంగా ఉండాలని, లక్ష్యం తో బాగా చదివి ముందుకెళ్ళాలని అన్నారు. అధికారులు ఈ సందర్భంగా జాతీయ నులి పురుగుల నివారణ ఆల్బెండజోల్ మాత్రలను సభాపతి తో కలిసి విద్యార్థులకు వేశారు. ఈ సమావేశంలో జిల్లా ఆరోగ్యా వైద్యాదికారి పల్వాన్ కుమార్, ప్రిన్సిపాల్ రమణమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్తులు ప్రజా ప్రతినిధులు ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### మృతుడి కుటుంబానికి

# ఆర్థిక సహాయం అందజేత



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 20): దోమ మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామంలో దస్తగిరి యొక్క తండ్రి మౌలాన్ సాబ్ అనారోగ్యంతో మరణించడంతో కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని అయినాపూర్ గ్రామ సమాజ సేవకులు భాస్కర్ గౌడ్ ఆర్థిక సహాయం మాజీ సర్పంచ్ ఈడిగి యాదమ్మ జ్ఞాపకార్థం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ముస్లిం మత పెద్ద అయినటువంటి మొల్సప్ సర్దార్, అదేవిధంగా రవూప్, జాంగిర్, ఖదీర్, మరియు నల్ల సాయిలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు కుల్కచర్లలో మండల సర్వసభ్యసమావేశం

### ఎంపీడీవో రామకృష్ణ నాయక్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 20): నేడు కుల్కచర్ల మండల కేంద్రం లోని ఎంపీడీఓ సమావేశ మందిరంలో కుల్కచర్ల మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుం దని ఎంపీడీఓ రామకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపిపి సత్యహరిశ్చంద్ర అధ్యక్షతన కొనసాగే ఇట్టి కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, జడ్పీటీసీ రాందాస్ నాయక్లు ముఖ్య అతిథిగా హాజరుకావడం జరుగుతుందని తెలిపారు. మండల పరిధిలోని ఆయా శాఖల అధికారులు తమ శాఖలకు సంబందించిన సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని పెర్కొన్నారు.

### చిన్నారుల్లో నులిపురుగుల నివారణకు

# ఆల్బెండజోల్ మాత్రలు వాడాలి

### అంగన్వాడి సూపర్వైజర్ సక్కుబాయి



ఘట్కేసర్, మేజర్ న్యూస్(జూన్, 20):చిన్నారుల్లో నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వాడాలని అంగన్వాడి సూపర్వైజర్ సక్కుబాయి అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం ఘట్కేసర్ లోని అంగన్వాడీ కేంద్రం-6లో చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు ఆమె స్వయంగా వేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సక్కుబాయి మాట్లాడుతూ పిల్లల పొట్టలో నులిపురుగులు చేరితే రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, వీటికి నివారణగా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని అన్నారు. దీనిపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఉషాబాల, ఏఎన్ఎం విజయలక్ష్మి పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 20) : అఖిల భారత విద్యార్థి పరిషత్ శంషాబాద్ జిల్లా ఆద్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ శంషాబాద్ జిల్లా కన్వినర్ చాకలి మహేష్ మాట్లాడుతు... ప్రభూత్వ పాఠశాలల్లో ఇప్పటికీ విధ్యార్ధులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందించడంలేదు. ప్రభూత్వం ఏర్పడి తెలంగాణలో ఆరు నెలలు గడుస్తున్నా... ఇప్పటికీ విధ్యా శాఖ మంత్రిని నియమించక పోవడంపై ఏబీవీపీ అసంతృప్తిని వ్యక్తం చేస్తుందన్నారు. ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల్లో ఫీజుల, స్టేస్నరీ పేరిట విధ్యార్ధుల తల్లిదండ్రుల రక్తాన్ని తాగుతున్నారు. వీరిపై ప్రభూత్వం కఠిక చర్యలు తీసుకోవాలి ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలన్నారు. ఏబీవీపీ తరఫున ప్రభూత్వాని ఈ డిమాండ్లు చేసున్నాం అవి 1.ప్రైవేటు, కార్పోరేటు, అంతర్జాతీయ పాఠశాలల్లో అక్రమంగా లక్షల ఫీజు వసూళ్లపై కఠినమైన చర్యలు చేపట్టాలి. ఫీజు నియంత్రణ చట్టం వెంటనే అమలు చేయాలి. 2.నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల, యూనిఫాంల్ల వ్యాపారాని అరికట్టాలి. విధ్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేద విధ్యార్ధులకు 25 శాతం సీట్లు కేటాయించాలి. 3.ప్రభూత్వ నిబందనలు పాటించని పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి. ప్రభూత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండ డీఈఓ, ఎంఈఓ అధికారులను నియమించాలి. 4.ప్రభూత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకంలో అవక తవకలపై నాణ్యతా ప్రమాణాలపై విచారణ జరిపించి నాణ్యమై ఆహారాన్ని విధ్యార్ధులకందించాలి. 5.మెగా డీఎస్సీ విడుదల చేసి ఉపాధ్యాయుల నియామకం చేపట్టాలి. 6.కేజీ నుండి 12వ తరగతి వరకు మెత్తం ప్రభూత్వ అదీనంలోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోకన్వినర్ కోటి ప్రదీప్, రాజు, కోశోర్, లావణ్య, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణకు మాత్రలు వేయించాలి : ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి

చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 20) : నులిపురుగుల నివారణ పిల్లలందరికి నులిపురుగుల మాత్రలు వేయించాలని ఎంపీపీ మల్గారి విజయలక్ష్మిరమణారెడ్డి అన్నారు. జాతీయ నులిపురుగుల దినోతోసవం సందర్భంగా చేవెళ్లలోని అంగన్‌వాడీ కేంద్రంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి చిన్నారులకు నులిపురుగుల మాత్రలు వేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ....నులి పురుగులతో రక్తహీనత, పోషకాహారలోపం, ఆకలి మందగించడం, బలహీనత, కడుపులో నొప్పి, వికారం, వాంతులు, అతిసారం, బరువు తగ్గడం వంటి సమస్యలు వస్తాయని తెలిపారు. పిల్లల ఎదుగుదలకు నులిపురుల మాత్రలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. పిల్లల శరీరంలోకి కలుషితమైన ఆహారం, కలుషితమైన గాలి, అపరిశుభ్రమైన చేతుల ద్వారా నులిపురుగులు శరీరంలోకి వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. చదువుల్లో, ఆటలల్లో చురుకుదనం తగ్గిపోతుందన్నారు. నులిపురుగుల మాత్ర పిల్లలకు శక్తి మాదిరిగా పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో డా.వేదశ్రీ,



సీడీపీవో శోభారాణి, ప్రధానోపాధ్యాయులు ఖాజాపాషా, డాక్టర్ వైభవ్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు ప్రవీణ్, ఉమారాణి, ఆశావర్కర్లు ఉన్నారు.

## నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు తప్పనిసరి

★ఎంపీపీ మంద జ్యోతి, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 20): చిన్నారుల ఎదుగుదలకు నులిపురుగుల మాత్రలు తప్పనిసరిగా వేయించాలని ఎంపీపీ మంద జ్యోతిపాండు, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా కందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో డాక్టర్ రాధికతో కలిసి బాలికలకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... కడుపులో నులి పురుగులతో పిల్లలు అనేక అనారోగ్య సమస్యలతో బాధడుతుంటారన్నారు. వారి శారీరక, మానసిక, ఎదుగుదలపై నులిపురుగులు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని, అందుచేత పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు వేయాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ బార్గవి, సీహెచ్‌వో రవిందర్,ఆరోగ్య శాఖ సిబ్బంది, నాయకులు, ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

## గుర్రంగూడలో నులిపురుగుల నివారణ దినోత్సవం



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 20): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రం గూడ ప్రాథమిక పాఠశాలలో నులి పురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రం గూడ ఆరు, ఏడు డివిజన్ల స్థానిక కార్పొరేటర్ల ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేషన్ మేయర్ పాల్గొని ఆమె చేతుల మీదగా ప్రాథమిక పాఠశాలలో నులిపురుగుల నివారణ కోసం విద్యార్థులందరికి మందుల పంపిణీ చేశారు. అనంతరం ఆదిత్య నగర్ కాలనీలో హెచ్‌ఎండిఏ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పారిజాత రెడ్డి మాట్లాడుతూ... త్వరితగతిన రోడ్డు పనులను పూర్తిచేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి, జెక్కిడి విష్ణువర్ధన్ రెడ్డి, ఐలమణి, వైద్యాధికారి నర్సింగరావు సిబ్బంది, అధికారులు, డి ఈ యాదయ్య, ఏ ఈ వినీల్ గౌడ్ కాలనీ అధ్యక్షుడు పుట్టగొల్ల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థి విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ

★జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం ★స్థానిక కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 20): ఎన్ డి డి జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని సిర్ల హిల్స్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్ సిర్ల హిల్స్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్థానిక కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులందరికీ అల్బాండజల్ టాబ్లెట్లు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ కావలసిన మాత్రలు మీర్పేట్ అన్ని పాఠశాలల్లో అలాగే ఆశా కార్యకర్తలు స్కూలుకు వెళ్ళని విద్యార్థులు అందరినీ అంగన్వాడీ సెంటర్లకు గాని మాత్రలు ఎక్కడ ఉన్నా అక్కడ తీసుకొని వెళ్లి ప్రతి ఒక్కరికి ఒకటి నుండి 19 సంవత్సరాల బాలబాలికలకు వేయాలని పేర్కొన్నారు. ఎవరికీ మిస్ కాకుండా మాత్రలు మింగించి ఎలాంటి సమస్యలు రాకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్, డాక్టర్ అఖిల ఏ ఎన్ ఎం ఈ. బాలమణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది,అంగన్వాడీ టీచర్ అరుణ, ఆశా వర్కర్ కవిత ప్రగతి స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజలకు జవాబుదారితనంతో బాధ్యతలు నిర్వర్తించాలి

– కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 20): ప్రభుత్వశాఖల అధికారులు ప్రజలకు జవాబుదారితనంతో బాధ్యతలు నిర్వర్తించి ఇబ్బందులు తలెత్తకుండ చూడాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశించారు. స్థానికంగా నెలకొన్న భూసంబంధిత సమస్యలు మొదలు ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ పథకాలను పారదర్శకంగా అర్హులకు అందించడంలో ఎలాంటి అలసత్వానికి తావుండరాదని ఆయన సూచించారు. ఆమనగల్లు తహసీల్దార్ కార్యాలయంలో గురువారం కల్వకుర్తి, ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల తహసీల్దార్‌లతో కల్వకుర్తి ఆర్డీఓ శ్రీనునాయక్‌తో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా మండలాల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసమస్యలు, ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలను మండలాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతిని కాంక్షించి సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నందున అధికారులు పథకాల అమలులో నిర్లక్ష్యం ప్రదర్శించరాదన్నారు. వివిధ సమస్యలపై కార్యాలయాలకు వచ్చే ప్రజలు, రైతులను ఇబ్బందులకు గురిచేయకుండ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి తొలిసారిగా విచ్చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డిని ఆర్డీఓ శ్రీనునాయక్, ఆయా మండలాల తహసీల్దార్‌లు, రెవెన్యూ ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు తహసీల్దార్ సి.హెచ్. లలిత, మాడ్గుల తహసీల్దార్ సునిల్, కడ్తాల్ తహసీల్దార్ ముంతాజ్, తలకొండపల్లి, కల్వకుర్తి తహసీల్దార్‌లు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఏంటి అంత ధైర్యం

● పక్కనే పోలీస్ స్టేషన్ ● మిట్ట మధ్యాహ్నం ● ఆశ్చర్యం గొలుపుతున్న బంగారం దుకాణం చోరీ కేసు



మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 20) : ఎప్పుడూ రద్దీగా ఉండే మేడ్చల్ ప్రధాన కూడలి దానికి తోడు పక్కనే మేడ్చల్ పోలీస్ స్టేషన్ అందులో గురువారం మిట్ట మధ్యాహ్నం టూ వీలర్ మీద వచ్చిన ఇద్దరు దొంగలు ఒకరు మొహం కనిపియ్యకుండా హెల్మెట్ ధరించగా మరొకరు మొత్తం మొహం మీద బురకను వేసుకొని ఒక సంచిలో కత్తి పట్టుకొని బంగారం దుకాణంలోకి చొరబడ్డారు. మొదట బంగారం దుకాణం ముందట ద్విచక్ర వాహనాన్ని పార్క్ చేసిన దొంగలు ఒకరు బండి దగ్గర ఉండగా మరో దొంగ బంగారం షాపుకు వెళ్ళాడు. కొద్ది నిమిషాలు అంతరం రెండవ దొంగ సైతం బంగారు దుకాణంలోకి వెళ్లి బంగారాన్ని దోచుకోవడంతో పాటు ఒకరిని కత్తితో గాయపరిచి దర్జాగా వారు తీసుకువచ్చిన ద్విచక్ర వాహనంపై వెళ్ళిపోయారు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న దొంగలపై షాపులోని కుర్చీలను దొంగపైకి విసరడంతో దొంగలు తిట్ల పురాణం అందుకుంటూ పారిపోయారు. ఈ దృశ్యాలు అన్ని సీసీ ఫుటేజ్ లో రికార్డ్ అయ్యాయి. అయితే ఈ దొంగతనానికి పాల్పడిన విధానంపై పలువురు ఆశ్చర్యానికి గురి అవుతున్నారు. జీన్స్ ప్యాంటు పైన బూరుక ధరించి రావడం దీనికి తోడు దొంగతనానికి ద్విచక్ర వాహనాన్ని వాడడం, వచ్చిన పని అయిపోయిన వెంటనే దర్జాగా నడుచుకుంటూ వెళ్లి ద్విచక్ర వాహనంపై వెళ్లిపోవడంపై ప్రజలు ఆశ్చర్యనికి గురవుతున్నారు.



# ప్రజలకు ప్రభుత్వం ఎన్నెన్నో సంక్షేమ పథకాలు అమలు జరుపుతోంది

● ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి
● తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (జూన్ 20): పేద బడుగు-బలహీన వర్గాల ప్రజల కోసం ప్రభుత్వం ఎన్నెన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. తాండూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం నాడు యాలాల మండలానికి చెందిన ఎనభై మంది లబ్ధిదారులకు కళ్యాణాలక్ష్మి,షాధిముబారక్ చెక్కులను అందజేశారు.దాదాపుగా ఎనభై లక్షల తొమ్మిది వేళా రెండు వందల ఎనభై రూపాయల విలువ గలిగిన చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నదని ఆయన గుర్తుచేశారు. మరిన్ని కొత్త పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ పథకాలతోనే పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతున్నదని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు మరిన్ని పథకాలను ప్రవేశ పెట్టనున్నట్లు తెలిపారు. త్వరలో తులం బంగారం కూడా ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో యాలాల మండల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా,సొసైటీ ఛైర్మెన్ సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నేతలు: నర్సిరెడ్డి,అక్బర్ బాబా,సిద్రాల శ్రీనివాస్,హన్మంతు,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులు సొసైటీలో తీసుకొన్న రుణాలను ఎల్.టిలోన్లు చెల్లించాలి

## పిఎసిఎస్ చెర్మన్ ప్రభాకర్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 20): రైతులు సొసైటీలో తీసుకొన్న ఎల్.టి లోన్లు చెల్లించాలనీ, సోసైటీ అభివృద్ధికీ సహకరించాలని పిఎసిఎస్ చెర్మన్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మోత్కూర్ సహకార సంఘాల అభివృద్ధి, రైతుల లబ్ధి కొర్కై పాటు పడాలని సీఈఓ యాదగిరినీ, సిబ్బందినీ సొసైటీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి ఆదేశించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయం మన ప్రజల ముఖ్యమైన వృత్తి దీనికి కావలసిన పెట్టుబడులు లభించక రైతులు ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు తీసుకొని వాని సకాలంలో తీర్చలేక తమ స్థిరాస్తులను అమ్ముకోవడం జరుగుతోందని, రైతులే సహకార సంఘాన్ని స్థాపించుకొని,దాని ద్వారా తమకు కావల్సిన నాణ్యమైన పరికరాలు, విత్తనాలు,క్రిమి సంహారక మందులు,ఎరువులు పొందవచ్చునని తెలిపారు. రైతులు సోసైటీలో తీసుకొన్న ఎల్.టి లోన్లు చెల్లించి రిన్యూవల్ చేసుకోవాలన్నారు. సొసైటీలో గేదెల పై లోన్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతులకు మరియు సభ్యులకు సబ్సిడీ ద్వారా విత్తనాలను సరఫరా చేస్తున్నామన్నారు. సహకార సంఘము యొక్క ముఖ్యమైన లక్ష్యం రైతులకు స్వల్పకాలిక, దీర్ఘ కాలిక,మధ్య కాలిక ఋణాలు అందచేయడం,అంతేకాక రైతులకు బంగారంపై తక్కువ వడ్డీకి రుణాలను కూడా ఇవ్వడం జరుగుతుం దన్నారు. రైతులు తీసుకొన్న లోన్లలను విధిగా చెల్లించి, మరల తిరిగి రుణాలు పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోపాల్ గౌడ్, మచ్చేందర్ రెడ్డి బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంని దృష్టిలో పెట్టుకొని శానిటేషన్‌పై దృష్టి పెట్టండి

## డిపిఓ డాక్టర్ జయసుధ



రాంపూర్ గ్రామంలో పార్క్‌ను పరిశీలిస్తున్న డిపిఓ జయసుధ, తాండూర్ డి ఎల్‌పిఓ శంకర్ నాయకులు

కోటపల్లి మేజర్ న్యూస్ (జూన్ 20): వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా శానిటేషన్ పై దృష్టి సారించాలని డిపిఓ డాక్టర్ జయసుధ అధికారులకు సూచనలు ఇచ్చారు. గురువారం కోటపల్లి మండల కేంద్రంతో పాటు రామపూర్ గ్రామాన్ని తాండూరు డి ఎల్ పి ఓ శంకర్ నాయక్ తో కలిసి పర్యటించారు. రాంపూర్ గ్రామంలో నర్సరీ, పార్క్,డంపింగ్ యార్డ్ ల ను పరిశీలించిన అనంతరం కోటిపల్లి మండల కేంద్రంలో ని పంచాయతీ కార్యదర్శులతో వారు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.... వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి గ్రామంలో శానిటేషన్ పై దృష్టి సారించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని కార్యదర్శులకు సూచించారు. గ్రామాలలోని వాటర్ ట్యాంకులను పరిశుభ్రంగా కడిగి బ్లీచింగ్ పౌడర్ వేయాలన్నారు. మిషన్ భగీరథ సర్వేలను పూర్తిచేసి ట్యాబుల కనెక్షన్లను పూర్తిచేసేందుకు చురుకుగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో డానియల్, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శిలు ఉన్నారు.

# టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా టీ.పకీరప్ప నియామకం



రాష్ట్ర అధ్యక్షుడు విరహత్‌అలీని సన్మానిస్తున్న జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు టీ.పకీరప్ప

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 20): టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా కొడంగల్ ఆంధ్రజ్యోతి విలేకరి టీ.పకీరప్పను నియమించారు. ఈ నెల 19, 20వ తేదిల్లో ఖమ్మంలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో యూనియన్ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన మహాసభల్లో యూనియన్ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా కొనసాగుతున్న టీ.పకీరప్పకు సముచిత స్థానం కల్పించడం హర్షణీయమని రాష్ట్ర నాయకుడు శ్రీకిషన్‌రావు అన్నారు. అదే విధంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలో రాష్ట్ర కార్యదర్శిగా శ్రీకాంత్‌రెడ్డి, కోషాధికారిగా వెంకట్‌రెడ్డికి అవకాశం కల్పించడంతో యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్‌అలీ, ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిని వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు టీ.పకీరప్ప పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందిస్తున్న నర్సింలు యాదవ్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 20): కుల్కచర్ల మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చెంచు మల్లయ్య అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న స్థానిక నాయకుడు, అడ్వకేట్ నర్సింలు యాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగులను నలిపేద్దాం : సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 20): నులిపురుగుల నివారణకు మాత్రలు వేయించి నలిపేద్దామని మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రాంలోని బాలికల ఉన్నత పాఠశాలల్లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా బాలికలకు మాత్రలు పంఫిణీ చేశారు.ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ... నులి పురుగులు విద్యార్థుల్లో శారీరక, మానసిక ఎదుగుదలను నిరోదిస్తాయి. సూక్ష్మజీవులు పిల్లలు తీసుకున్న ఆహారం నుంచి ఇవి పోషకాలను గ్రహించి వారిని శక్తిహీనులుగా చేస్తాయి. దీంతో, వారిలో పోషకాహార లోపాలు తలెత్తి, ఆకలి మందగించడం, కడుపునొప్పిలేవటం, శక్తి క్షీనించటం వంటి సమస్యలు తలెత్తుతాయి. దీనితో, 1 నుంచి 19 ఏళ్ల వయస్సున్న పిల్లలు కొందరు పౌష్టికాహార లోపంతో బాధపడుతుంటే, ఇంకొందరు నులి పురుగుల బారిన పడి అనారోగ్యం పాలవుతున్నారు. అయితే, చిన్న వయస్సులోనే పిల్లల్లో నులి పురుగులను నివారిస్తే వ్యాధి నిరోధక శక్తి పెరిగి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారు. దీనిని గుర్తించిన జాతీయ ఆరోగ్య సంస్థ చిన్నారుల్లో ఆరోగ్యకరమైన లక్షణాలను పెంపొందించేందుకు నులి పురుగుల నివారణకు చర్యలు చేపట్టింది. అందులో భాగంగా, ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ మాత్రలతో నులి పురుగులతో పాటు ఏలిక పాములు, కొంకి పురుగులను సైతం నిర్మూలించవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఎంపీపీ సునితాఆంధ్యానాయక్, ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్, హెచ్ చంద్రయ్య, అంబయ్యయాదవ్, పాండు .వెంకటేశ్వర్‌రెడ్డి, కర్రోళ్ల చంద్రయ్య, ఎంపీడివో శైలాజా, తహీశీల్దార్ ఎంఈవో వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

### –టాస్క్ పోర్స్ ఏడీఏ చంద్రశేఖర్



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 20) :రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు ఫర్టిలైజర్ దుకాణదారులు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని టాస్క్‌పోర్స్ ఏడీఏ చంద్రశేఖర్ అన్నారు. గురువారం జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం ఏడీఏలు శివకుమార్, రవీందర్‌రెడ్డి, చేవెళ్ల ఏడీఏ రమాదేవితో కలిసి చేవెళ్లలోని తిరుమల, సాయినాథ్ ఫర్టిలైజర్ దుకాణంలో తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....నకిలీ విత్తనాలు అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విత్తనాలను విక్రయించాలని అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్టాక్ రిజిస్టర్ వివరాలను పక్కగా నమోదు చేయాలని సూచించారు. ఈతనిఖీలో చేవెళ్ల మండల వ్యవసాయ అధికారి జి.తులసి తదితరులు ఉన్నారు.

## నులి పురుగుల మందు అందరు తీసుకోవాలి

### ఎంపీపీ జయమ్మశ్రీనివాస్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 29) : శంషాబాద్ మండల పరిధిలోని పెద్దతూప్ర గామంలో ఎం.సీ.హెచ్ ఆద్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమంలో ఎంపీపీ జయమ్మశ్రీనివాస్ ముఖ్యఅతిధిగా పాల్గొని నులిపురుగుల నివారణ మందును అందచేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు... విధ్యార్థులందరు నులిపురుగు మందును తీసుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ముని, ఎంఈఓ రాంరెడ్డి, వైధ్యులు అమిత్, ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, వివిద శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

**యాచారంలో జాతీయ నులి పురుగుల దినోత్సవం ఘనంగా వేడుకలు**

**యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష**



యాచారం మేజర్ న్యూస్ ( జూన్ 20): యాచారం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో, మరియు కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు నులి పురుగుల మందులు ఎంపీపీ కొప్పు సుకన్య భాష గురువారం వేయడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా.... నులి పురుగులు సమస్య చిన్న పిల్లల్లోనే, కాకుండా పెద్దలలోని వ్యాధి కనిపిస్తుంది అన్నారు. నులి పురుగులు కడుపులో ఉన్నట్లయితే అతిగా ఆకలి వేయడం లేదా ఆకలి లేకపోవడం రక్తహీనత దురద దగ్గు వగరు వాంతులు ఇలాంటి సమస్యలు వస్తుంటాయని ఆమె ఈ కార్యక్రమంలో విద్యార్థులతో మాట్లాడారు. అందుకని ప్రతిరోజు గోరువెచ్చని నీటిని తీసుకోవాలని సూచనలు చేశారు. పండ్లు, కూరగాయలు , ఆకుకూరలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. యాచారంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేసిన ఉపాధ్యాయులకు ఆమె అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి, డాక్టర్ రాజ్యలక్ష్మి, కస్తూరిబా ప్రిన్సిపాల్ అరుణ, ఉపాధ్యాయులు మంజుల, సెక్రటరీ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రులను కలిసిన మాజీ ఎమ్మెల్యే



చేవెళ్ల, మేజర్ న్యూస్ జూన్20) కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లను గురువారం చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం బేగంపేట్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.

**ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు పంపిణీ**



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (జూన్ 20): ఇబ్రహీంపట్నం మండలం లోని దండుమైలారం, ఎలిమినేడు గ్రామాలతో పాటు పలు గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు అందించడం జరిగింది. ఇందులో భాగంగా ఎంపీపీ కృపేశ్ ముఖ్య అతిథులుగా హాజరై నులిపురుగుల నివారణకు విద్యార్థులకు ఆల్బెండె%శీ%జెల్ మాత్రలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల కనీస అవగాహన అవసరమని సూచించారు. వర్షాకాలంలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలి, సీజనల్ వ్యాధుల నివారణపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

**మహిళా మెడలో పుస్తెలతాడు అపహరించిన దుండగుడు**



కేశంపేట్, మేజర్ న్యూస్ ( జూన్ 20): వ్యవసాయ పొలంలో ఆవులు మేపుతున్న మహిళా మెడలో నుంచి ఆమనగల్ నుండి షాద్ నగర్ వైపు బైక్ పై మహిళ చిన్న పాపతో వెళ్తున్న వ్యక్తి రోడ్డుపై బైకు ఆపి వ్యవసాయ పొలంలో ఉన్న మహిళా మెడలో నుండి నాలుగు తులాల బంగారు పుస్తెలతాడు లాకెళ్లిన సంఘటన కేశంపేట్ పోలీసులు తెలిపిన వివరాలు...మండల పరిధిలోని లేమామిడి శివార్ లోని గాంధీ శంకర్ పల్లి, పరిసర ప్రాంతమైన మేలకుంట లో బుధవారం సాయంత్రం అందాజగా 4:40 గంటలకు తన సొంత వ్యవసాయ పని మిద ఉంటూ ఆవులు మేపుతున్న ఏర్వ జయమ్మ, (50)ను రోడ్డు పక్కన వ్యవసాయ పొలంలో చూసి నా దుండగుడు బైకు ఆపి జయమ్మ దగ్గరికి వెళ్లి మెడ లో ఉన్న బంగారు పుస్తెల తాడును లాక్కొని కేశంపేట్ వైపు పారిపోయాడు, అని ప్రత్యక్ష సాక్షులు చెప్పడంతో లే మమిడి గ్రామంలో రోడ్డుపై ఉన్న ఓ కిరాణా షాపులోసిసి ఫుటేజీ లో రికార్డ్ అయిన సి సి ఫుటేజ్జి ఫోటో తీసుకొని పారిపోయిన వ్యక్తి చిన్న పాపతో ఉన్న మహిళ నీ పట్టుకోవడానికి పోలీసులు ముమ్మారంగా దర్యాప్తు సాగిస్తున్నమని కేశంపేట ఎస్సై లింగం తెలిపారు.

## నేడు చేవెళ్లలో ప్రొఫెసర్‌లో జయశంకర్ వర్ధంతి

చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 20) :తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి, ప్రధాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 13వ వర్ధంతిని (శుక్రవారం)చేవెళ్లలోని శంకర్‌పల్లి చౌరస్తాలో నిర్వహిస్తున్నట్లు విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడు అవుసుల శ్రీనివాసచారి తెలిపారు. ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నేతలు, ఉద్యమనాయకులు, జయశంకర్ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై, ప్రొపెసర్ జయశంకర్‌కు ఘనంగా నివాళులర్పించాలని కోరారు.

## ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాలి

### –వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్‌రాములు



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 20) :ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్‌రాములు, జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్ అన్నారు. గురువారం చేవెళ్లలోని అంబేద్కర్ భవన్‌లో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... దేశంలో ఉపాధి హామీ పథకంపై ఆధారపడి కోట్లాదిమంది పేదలు జీవిస్తున్నారని, ఇలాంటి పథకాన్ని మోడీ ప్రభుత్వం నీరుగార్చే పద్దతిలో విధులు భారీ ఎత్తున్న తగ్గిస్తుందని మండిపడ్డారు.ఫీల్డ్ అసిస్టెంట్లకు గత 18ఏళ్ల నుంచివేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిధులు దారి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని, పేదలకు చెందిన నిధులను కాంట్రాక్టర్లకు కట్టబెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు దేవేందర్, శంకర్‌పల్లి మండల నాయకులు మల్లేష్, అనంతయ్య, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల రక్షణ చర్యలు మన బాధ్యత

### ★మీర్పేట్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్



బాలాపూర్ మేజర్ న్యూస్ ( జూన్ 20): పాఠశాల విద్యార్థుల ఆరోగ్య భద్రత మన బాధ్యత అని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్లాల్ చౌహాన్ అన్నారు. గురువారం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చల్లాలింగారెడ్డి ఉన్నత పాఠశాలలో విద్యార్థులను నులిపురుగుల నివారణకు అల్బెండోజల్ మందులు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... నేటి బాలలే రేపటి పౌరులని వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన చేతుల్లో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ స్థానిక కార్పొరేటర్ గజ్జల రామచందర్, ఆర్ వో శ్రీ అంజన్న రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ రమేష్, లక్ష్మయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళ దేవి, పీహెచ్‌ఎస్సి డాక్టర్ వైశాలి వారి సిబ్బంది పాల్గొన్నారు.

# విజయ విద్యాలయ ఉన్నత పాఠశాలపై
# తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు

- పాఠశాల అభివృద్ధి, పేద పిల్లల చదువుల కోసం నిరంతరం కృషి చేస్తున్నాం
- తప్పుడు కూతలు కూస్తే ఖబర్దార్
- పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ వెల్లడి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మేనేజ్మెంట్ కమిటీ ప్రతినిధులు.

తాండూరు మేజర్ న్యూస్ (జూన్ 20)ః తాండూరు పట్టణంలోనే ఎంతో విశిష్టత కలిగి ఉన్న విజయవిద్యాలయా ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం,అందులో చదువుతున్న పేద విద్యార్థుల కోసం ఎంతో కృషి చేస్తున్నామని ఆ పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ ప్రతినిధులు వెల్లడించారు. ఈ మేరకు పాఠశాలలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు పలు విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో అందరూ పేద విద్యార్థులే చదువుకుంటున్నారని వారు గుర్తు చేశారు.పాఠశాలను భదలామ్ చేస్తూ మేనేజ్మెంట్ కమిటీ మెంబెర్ ల పై వ్యక్తిగత ప్రతిష్టత దెబ్బతీసే విధంగా ఒక పత్రికలో వార్తలు వస్తున్నాయని,ఆ వార్తలు పూర్తిగా నిరాధారం అని వారు ఖండించారు.పాఠశాల అభివృద్ధి కోసం గతంలో జైపాల్ రెడ్డి ఎంపీ గా ఉన్నప్పుడు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయగా ప్రహరీ గోడ నిర్మించడం జరిగిందని అన్నారు.పాఠశాల అదనపు తరగతి గదుల నిమిత్తం ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి సీడీపీ నిధుల కింద ఐదు లక్షల రూపాయలు,మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సీడీపీ నిధుల కింద పది లక్షల రూపాయల నిధులు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థుల చోరువ తోని గోసెల్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా పైకప్పు నిర్మాణం,కంప్యూటర్ రూమ్,సైన్స్ ల్యాబ్,గ్రంథాలయ పుస్తకాలు,తదితర వాటి కోసం ఇరవై ఏడు లక్షల రూపాయలు ఇచ్చారని,ఆ నిధుల తోని కాంట్రాక్టర్ ద్వారా నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. అలాగే ప్లే స్కూల్ నిర్మాణం కోసం ఆర్.బి.ఎల్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఒక లక్ష యబ్బై వేలు,మరియు పూర్వ విద్యార్థుల సహకారంతో ఒక లక్ష నలపై వేళా రూపాయలు సహాయం చేయడం జరిగిందని తెలిపారు. ఈ పాఠశాలకు డి.ఎం.ఎఫ్.టి ద్వారా ఎలాంటి నిధులు మంజూరు కాలేదని,కోటి రూపాయల నిధులు వచ్చాయని కొందరు ప్రచారం చేయడం పూర్తిగా తప్పు అని వారు అన్నారు.పాఠశాల యాజమాన్య కమిటీ ఏకగ్రీవ తీర్మాణంతో పాఠశాల యొక్క ప్రతిష్టత మరియు కమిటీ మెంబర్‌లను అవమాన పరుస్తున్న వారిపై చట్టరీత్య చర్యలకు పునుకుంటామని, అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయించా లని వారు వెల్లడించారు. ఈ మీడియా సమావేశంలో యాజమాన్య కమిటీ అధ్యక్షుడు, కార్యదర్శి తోపాటు ఇతర ప్రతినిధులైన పి.బస్వరాజ్, ఎస్. నరేందర్ రెడ్డి, సత్యనారాయణ బూబ్,అజయ్ శంకర్ గుప్తా,శెట్టి భాస్కర్, ఆర్.బస్వరాజ్, శెట్టి రమేష్, రవిశంకర్ పటేల్, శేఖర్,గుబ్బ విరేశం,విజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ అధ్యక్ష కార్యదర్శులకు సన్మానం
## సన్మానించిన శ్రీనివాస్ చారి



జర్నలిస్ట్ నేతలను సన్మానిస్తున్న దృశ్యం.

తాండూరు మేజర్ న్యూస్ (జూన్ 20) రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులుగా, కార్యదర్శిగా కోశాధికారిగా ఎన్నికైన విరహాత్ అలీ,శ్రీకాంత్ రెడ్డి,వెంకట్ రెడ్డిలను వికారాబాద్ జిల్లా జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ చారి సన్మానించారు. ఖమ్మంలో జరుగుతున్న మహా సభల్లో పలువురు కొత్తగా ఎన్నికైన విషయం తెలిసిందే. కొత్తగా ఎన్నికైన వారికి పుష్పగుచం అందజేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ చారి మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదురుకుంటున్న సమస్యలు తీర్చడం కోసం రాష్ట్ర జిల్లా కమిటీలు ఎప్పుడు ముందంజలో ఉంటాయని శ్రీనివస్ చారి పేర్కొన్నారు.

# జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

పరిగి మేజర్ రూరల్ న్యూస్ (జూన్ 20)ః

పరిగి మండలం కుదన్పూర్ గ్రామానికీ చెందిన ఓ పత్రిక రిపోర్టర్ రాజు అనారోగ్యంతో మృతి చెందారు. పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి 45 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని తన అనుచరులతో అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, ఎంపీపీ కరణం అరవింద రావు, జడ్పిటిసి హరిప్రియ ప్రవీణ్ కుమార్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, మండల అధ్యక్షులు ఆంజనేయులు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎంపీటీసీ వెంకట్రాంరెడ్డి,శ్రీనివాస్ మరియు బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతా...

## అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



అదనపు గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే.

తాండూరు మేజర్ న్యూస్ (జూన్ 20)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నదని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఇదే వేగంతో తాండూరు నియోజకవర్గంలో కూడా అన్ని రంగాలలో అభివృద్ధి ని సాధిస్తానని ఆయన పేర్కొన్నారు. గురువారం నాడు తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండు కోట్ల వ్యయంలో నిర్మించిన అదనపు తరగతి గదులు,ఎన్టీఆర్ నగర్ లో నిర్మించిన అంగన్వాడి,డాక్రా భవనాలకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నియోజకవర్గం అభివృద్ధి కోసం తాను శాయశక్తులా కృషి చేస్తూ ముందుకు సాగుతానని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి అదనపు నిధులు రాబట్టి అభివృద్ధిని సాధిస్తానని ఆయన పేర్కొన్నారు. తాండూరు ప్రాంతం అభివృద్ధి కోసం అదనపు నిధులు రాబట్టి అభివృద్ధిని సాధిస్తానని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న,కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, కౌన్సిలర్లు:విజయదేవి,నీరజ బాల్ రెడ్డి,వెంకన్న గౌడ్,రాము, మధుబాల,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు:డాక్టర్ సంపత్ కుమార్, ధారసింగ్, అబ్దుల్ రావూఫ్,అబీబ్ లాలా, బాతుల నాగు,బాతుల వెంకట్, తదితరులు పాల్గొన్నారు.ఎన్టీఆర్ నగర్‌లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని ఆ వార్డు కౌన్సిలర్ మధుబాల శాలువలతో ఘనంగా సన్మానించారు.

# నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసిన ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా
## పిల్లల ఆరోగ్యానికి జాగ్రత్తలు తప్పనిసరి



యాలాల మేజర్ న్యూస్ (జూన్ 20)ః మండలం కేంద్రంలో మండల కేంద్రంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు ప్రారంభించారు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు చిన్నారుల్లో శారీరక, మానసిక ఎదుగుదలను నిరోధించే సూక్ష్మజీవులు (పరాన్న జీవులు) నులి పురుగులు.ఇవి పిల్లలు తీసుకున్న ఆహారం నుంచి పోషకాలను గ్రహించి వారిని శక్తిహీనులుగా మారుస్తాయి,ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భోజనం చేసిన తరువాత నులిపురుగు నివారణ మాత్రలు వేసుకోవాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి తప్పనిసరిగా నులిపురుగుల నివారణ గురించి అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఐదు నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలు ఈ నులిపురుగుల మాత్రలు తీసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు.ఎవరైనా ఈ మాత్రలు వేసుకోని పక్షంలో 27 తేదీన నిర్వహించే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఈ మాత్రలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అనూష సామాజిక ఆరోగ్య అధికారి చంద్రశేఖర్ ప్రధానోపాధ్యాయులు,ఎంఈఓ సుధాకర్ రెడ్డి,ఆరోగ్య సిబ్బంది ఉపాధ్యాయులు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రివర్గంలో చోటు కల్పించాలి
## బోడుప్పల్ నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప కురుమ



మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 20)ః తెలంగాణ రాష్ట్ర విప్,ఆలేరు ఎమ్మెల్యే,బీసీ సామాజికవర్గానికి చెందిన బీర్ల అయిలయ్యకు మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం కల్పించాలని బోడుప్పల్ నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప కురుమ డిమాండ్‌చేశారు. గురువారం బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అసమర్ధ పాలన కారణంగా2014 నుంచి ఆలేరు నియోజకవర్గంలోఅభివృద్ధిలో వెనకబడింద నిమండిపడ్డారు. బీసీ సామాజికవర్గానికి చెందిన బీర్ల అయిలయ్యనుఅసెంబ్లీ ఎన్నికల్లో ఓడించేందుకుబీఆర్ఎస్‌లోని బడా నేతలంతాఏకమైనా.. ప్రజలు ఆయనకు మద్దతుగానిలి చారన్నారు. రాష్ట్రంలో 55 లక్షలకు పైగా జనాభా కలిగిన కురుమ సామాజిక వర్గానికి చెందినవాడన్నారు.1940లో కాంగ్రెస్ ను రాష్ట్రంలో మొదటిసారిగా కొల్లూరి మల్లప్ప కురుమ ప్రారంభించి అధ్యక్షుడిగా కొనసాగాడని, తెలంగాణ తొలిఅమరుడు దొడ్డి కొమురయ్య కురుమ త్యాగాలను గుర్తించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కురుమ సామాజిక వర్గంతో ముడిపడిఉందని, అసెంబ్లి ఎన్నికల్లో గొల్లకురుమలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచామన్నారు వారి ప్రతినిధిగా ఉన్న బీర్ల అయిలన్న కు మంత్రి వర్గంలో అధిష్టానం అవకాశం ఇస్తుందని ఆశిస్తున్నామన్నారు.

## శివరెడ్డి పల్లిలో ఆల్బెండజోల్
# చిన్నపిల్లలకు మాత్రల పంపిణి



చిన్న పిల్లలకు మాత్రలు వేస్తున్న దృశ్యం

దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 20)ః జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా దోమ మండల పరిధిలోని పరిషత్ ఉన్నత పాఠశాల శివారెడ్డిపల్లి నందు నులిపురుగుల నివారణ గోలీలను పాఠశాలలోని బాలబాలికలకు ఎంపీడీవో మహేష్ బాబు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సోమలింగం పాఠశాల సిబ్బంది రియాన, వెంకట చారి, గౌతమ్, శ్రీనివాస్, పాఠశాల కమిటీ చైర్మన్ అమృత, సీనియర్ అసిస్టెంట్ మన్మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, ఆశ వర్కర్ లావణ్య, అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి, వివో ఏ అనురాధ, పిల్లల తల్లిదండ్రులు చిన్నారులు పాల్గొనినారు.

# విద్యతో భవిష్యత్తును మార్చుకునే దిశగా విద్యార్థులు సంసిద్ధం కావాలి

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 20): విద్యతో భవిష్యత్తును మార్చుకునే దిశగా విద్యార్థులు సంస్థిం కావాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. చదువను అందించే బడిని గుడిలా భావించి విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని తెలిపారు. గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా కొడంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో కలెక్టర్ పాల్గొని విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలను అందించారు. విద్యతోనే దేశ భవిష్యత్తును మార్చగలమన్న అబ్దుల్ కలాం వ్యాఖ్యలను కలెక్టర్ గుర్తు చేశారు. ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్బెండజోల్ మాత్రలను 19 సంవత్సరాల్లోపు పిల్లలందరికీ పంపిణీ చేయాలని సూచించారు. నులి పురుగులతో పిల్లల్లో ఎదుగుదల లోపించడం, మందబుద్ధి, రక్తహీనత, చదువపై ఏకాగ్రత కోల్పోవడం లాంటి రుగ్మతలకు వారు లోనవుతారని, వాటిని నివారించేందుకు ప్రభుత్వం ప్రతీ సంవత్సరం రెండు పర్యయాలు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేస్తుందని తెలిపారు. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్నీ హస్టళ్లు, విద్యా సంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలబాలికల సంఖ్యకు అనుగుణంగా ప్రతీ ఒక్కరికి ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించేలా అవగాహన కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హస్టళ్లలో, గురుకులాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని సూచించారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాలల కింద మంజూరైన పనులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పర్యవేక్షించి పరిశీలించారు.



విద్యార్థినికి ఆల్బెండజోల్ మాత్ర వేయిస్తున్న జిల్లా కలెక్టర్

పాఠశాలల్లో చేపడుతున్న పనులను నాణ్యతతో కూడుకొని ఉండాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా, అదేవిధంగా పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడా) ప్రత్యేకాధికారి కే.వెంకట్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పల్వన్‌కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారిణి రేణుకాదేవి, కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్ కుమార్, మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్, ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, వైస్ చైర్ పర్సన్ ఉషారాణి, ప్రధానోపాధ్యాయుడు రామ్‌రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థినిలకు పాఠ్యపుస్తకాలు అందించిన జిల్లా కలెక్టర్

# యువత స్వయం ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలి

● మంత్రి దనసరి అనసూయ (సీతక్క)



హోటల్ ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూన్ 20) : యువత సమయం వృదా చేయకుండా స్వయం ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట్‌లోని ఓ హోటల్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్(జంగయ్య) యాదవ్‌తో కలసి రిబ్బన్ కట్ చేసి హోటల్‌ను గురువారం ప్రారంభించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల కోసం వేచి చూస్తు సమయం వృదా చేయకుండా యువత స్వయం ఉపాధి అవకాశాల వైపు కృషి చేయాలని, తము ఉపాధి పొందుతూ మరికొంత మందికి ఉపాధి కల్పించాలని సూచించారు. ప్రజల అవసరతలను గుర్తించి వారికి సరసమైన ధరలతో నాణ్యత ప్రమాణాలు పాటించినప్పుడే రాణించగలరని అన్నారు. స్వయం ఉపాధి రంగంలో రాణించే యవతకు ప్రభుత్వం సహకారం తప్పకుండా ఉంటుందని, ప్రభుత్వం త్వరలో ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తుందని, అప్పటి వరకు సమయం వృదా చేయకుండా సొంత కాళ్ళపై నిలబడే విధంగా స్వయం ఉపాధి రంగాల వైపు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ నర్రి శ్రీశైలం, నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మెట్టు గణేష్ యాదవ్, పోలగోని సహదేవ్ గౌడ్, పోలగోని ప్రభాకర్ గౌడ్, బద్దం శ్రీనివాస్ రెడ్డి, పోలగోని కొండల్ గౌడ్, పోలగోని కృష్ణ గౌడ్, శ్రీహరి, హోటల్ నిర్వాకులు తదితరులు పాల్గొన్నారు.

# 9వ డివిజన్ కాలనీలలో పర్యవేక్షించారు

సీనియర్ నాయకులు చిగిరింత నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 20): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ సబితా ఇంద్రారెడ్డి కాలనీలో కోట మైసమ్మ అమ్మవారి దగ్గర కొబ్బరికాయ కొట్టిన అనంతరం కాలనీలో పర్యటించి కాలనీలో ఉన్న సమస్యలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ చిగిరింత నరసింహారెడ్డి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సుభాన్ యాదవ్, పత్తుల ఆనంద్ రెడ్డి, బంగారి అశోక్, కాలనీ అధ్యక్షులు కొండ విజయకుమార్ యాదవ్, ఉపాధ్యక్షులు బంగారు మురళి, కాలనీ ట్రెజరర్ వెంకటేష్ యాదవ్, కమిటీ సభ్యులు సత్యనారాయణ, షేక్ మ్యూజిక్, సురేష్ ,వెంకటేష్, లింగారెడ్డి, జనార్ధన్, టిల్లు, నరేష్ ,హరి, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణతోనే చిన్నారుల ఆరోగ్య ఎదుగుదల

● కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



నులిపురుగు నివారణ మాత్రల పంపిణీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 20): నులిపురుగులను నివారిస్తేనే చిన్నారుల ఆరోగ్యంగా ఎదుగుతారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పిల్లల ఆరోగ్యంపై దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని, మెరుగైన ఆరోగ్యం గల పిల్లలు దేశానికి వెన్నెముక మాదిరిగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవంను పురస్కరించుకొని ఆమనగల్లు సిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరీక్షిత్‌నరేంద్ర ఆధ్వర్యంలో స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 1-19 యేండ్లలోపు చిన్నారులకు నులిపురుగు నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కల్వకుర్తి ఆర్డిఓ శ్రీనునాయక్, జిల్లా వైద్యాధికారి, మండల, మున్సిపాలిటి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి నులిపురుగు నివారణ మాత్రల పంపిణిని లాంఛ నంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ నులిపురుగులను నివారిస్తేనే చిన్నారుల ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. తల్లిదండ్రులంతా తమ పిల్లలకు విధిగా ఆల్బెండాజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని, ప్రభుత్వం వీటిని ఉచితంగా పంపిణీ చేస్తుందని ఆయన వివరించారు. అనంతరం డాక్టర్ పరీక్షిత్ నరేంద్ర మాట్లాడుతూ నులిపురుగు నివారణ మాత్రలు వేయించుకోలేని చిన్నారులకు ఈనెల 27న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉచితంగా మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు ఎంపిపి అనితవిజయ్, వైస్ ఎంపిపి జక్కుఅనంతరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి నిట్ట నారాయణ, మండల విద్యాధికారి సర్దార్‌నాయక్, మున్సిపల్ కమిషనర్ వసంత , పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాండు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు నాగరాజు, డి.ఎల్.ఓ అరుణ కుమారి, హెచ్.ఈ.ఓ తిరుపతిరెడ్డి, ఆసుపత్రి సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



పరిగి రూరల్ న్యూస్ (జూన్ 20)ః పరిగి మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో1నుండి19 సంవత్సరాల బాల, బాలికలకు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మాత్రల పంపిణీ చయదంజరిగింది వీటి మూలంగా విద్యార్థులు బలంగా ఉంటారని పిల్లల్లో ఎదుగుదల కూడా బాగుంటుందని పిల్లలు దృఢంగా రక్తహీనత లోపం లేకుండా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహులు గౌడ్, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం రాఘవశ్రీ, ఆశా వర్కర్ నరసమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్‌లో బోధించుటకు దరఖాస్తుల ఆహ్వానం

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 20): మహేశ్వరం మోడల్ స్కూల్‌లో తాత్కాలిక పద్ధతిలో గంటల ప్రతిపాదికన బోధించుటకు ఖాళీగా ఉన్న పోస్టులకు అర్హత, అనుభవం ఆసక్తిగల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ బి.ధనుంజయ్ ఒక ప్రకటనలో తెలిపారు.

**ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు:**

టీజీటీ హిందీ,పీజీటీ మ్యాథ్స్ పిజిటి ఫిజిక్స్, పిజిటీ ఇంగ్లీష్ పిజిటి కామర్స్ సబ్జెక్టుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారుటీజీటీ పోస్టుల కొరకు డిగ్రీ బి.ఎడ్ అర్హత కలిగి ఉండాలని మరియు పీజీటీ పోస్టుల కొరకు సంబంధిత సబ్జెక్టులో పీజీ బీఈడీ ఉండాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు అప్లికేషన్లను ఈనెల 22వ తేదీలోగా కళాశాలలో ఇవ్వవలసిందిగా తెలిపారు మరిన్ని వివరాలకు 9849746567, 9603150011 నంబర్లను సంప్రదించాల్సిందిగా తెలిపారు.



# విద్యార్థులు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారు

● మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి



అల్బెండజోల్ మాత్రలను వేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 20): విద్యార్థులు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారని మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. గురువారం మేడ్చల్ జిల్లాలోని జవహర్ నగర్ కార్పొరేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రఘు నాథ స్వామి, మేయర్ శాంతి కొటేష్ లతో కలిసి వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థి విద్యార్థులకు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి చేతి శుభ్రత పాటించాలని, అపరిశుభ్రంగా ఉంటే అన్ని వ్యాధులు వస్తాయన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.రఘు నాథ స్వామి మాట్లాడుతూ... ముఖ్యంగా ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వరకు ఉండే విద్యార్థులు అపరిశుభ్రంగా ఉండవద్దని ఆరు బయట మలవిసర్జన చేయవద్దని పాదరక్షలు వేసుకునే గ్రామంలో తిరగాలని అలాగే ఇండ్లలో తినే కూరగాయాలు,మాంసం పదార్థాలను పరిశుభ్రంగా కడిగి మంచిగా ఉడికించి పెట్టాలని లేనిపక్షంలో విద్యార్థుల్లో నులిపురుగులు చేరి రక్తహీనత కడుపు నొప్పి అజీర్ణ సమస్యలు నెలకొని విద్యార్థుల ఎదుగుదల తగ్గుతుందని తెలిపారు.జిల్లాలో 8,70,650 మంది పిల్లలకు గాను 6,60,105 (75.81) శాతం మంది పిల్లలు మాత్రలు వేసుకున్నారు. 1 నుంచి 19 ఏళ్ల లోపు వయస్సున్న పిల్లలు ఆల్బెండ జోల్ మాత్రలు వేసుకోని, మిగతా వారు ఈ నెల 27న,తప్పనిసరిగా వేసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,కార్పొరేటర్ లు,డాక్టర్. నారాయణరావు, డిప్యూటీ జిల్లా వైద్య – ఆరోగ్య అధికారి కీసర డివిజన్, డాక్టర్. ఎం సరస్వతి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి, సుధ, ప్రోగ్రామ్ అధికారిని,డా. కౌశిక్, ప్రోగ్రామ్ అధికారి,డాక్టర్. సుష్మ, వైద్యాధికారి పీహెచ్‌సీ జవహర్నగర్,శ్రీ షౌకత్ ,సూపరివైజర్ ,పీహెచ్‌సీ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కోట్ పల్లి ప్రాజెక్టును పరిశీలించిన ఇంజనీరింగ్ చీఫ్ అనిల్ కుమార్



ప్రాజెక్టును పరిశీలిస్తున్న అధికారులు.

ధారూర్, మేజర్ న్యూస్ (జూన్ 20): మండల పరిధిలోని కోట్ పల్లి ప్రాజెక్టును గురువారం ఇంజనీరింగ్ చీఫ్ అనిల్ కుమార్ పరిశీలించారు.కోట్ పల్లి ప్రాజెక్టును పునరుద్ధరించి,నీరు ఎక్కువగా నిలువ ఉండి, రైతుల ఆయకట్టు పెంచడం కోసం ఇరిగేషన్ అధికారులు మరమ్మత్తుల కోసం ప్రతిపాదనలు పంపడంతో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రాజెక్టును పరిశీలించి దాని పునరుద్ధరణకు నిధుల ఇంత అవసరమనే విషయాలను తెలుసుకునేందుకు ప్రాజెక్టును సందర్శించి చూడాలని తెలిపారు. వారి ఆదేశాల మేరకు ఇరిగేషన్ అధికారులు వారి బృందం తో కలిసి ప్రాజెక్టును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఎడమవైపు కాలువను పరిశీలించారు ఇదే కాకుండా కుడివైపు కాలువ గురించి ఈ ఈ సుందర్ వారికి వివరించారు.ప్రాజెక్టు అలుగు,గేట్లు మొదలగు వాటిని పరిశీలించారు. వీరి వెంబడి చీఫ్ ఇంజనీరింగ్ ధర్మ, ఎస్ఈ రంగారెడ్డి, డీలు భాస్కర్ గౌడ్,రవికుమార్ కిష్టయ్య,శిరీష,ఏఈఈ మాధవిలత,నవీన్, వరప్రసాద్,సాయిబన్న, తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

**ఉత్తమ అంబేద్కర్ అవార్డు గ్రహీత**

**వెంకటయ్య, మాజీ సర్పంచ్ కళమ్మ**

పూడూరు మేజర్ న్యూస్ (జూన్ 20): డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఉత్తమ అంబేద్కర్ అవార్డు గ్రహీత వెంకటయ్య మాజీ సర్పంచ్ కళమ్మ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని కేరవెల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు మాజీ సర్పంచులు పెంటయ్య బుచ్చన్న లతో కలిసి అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్తమ అంబేద్కర్ అవార్డు గ్రహీత వెంకటయ్య మాట్లాడుతూ.. గ్రామ గ్రామాన అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పాలని అన్నారు ప్రపంచ మేధావి అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని భారత ప్రధాని నరేంద్ర మోడీ కన్నులకు అద్దుకొని ప్రమాణం చేయడం చాలా గర్వంగా ఉందని గుర్తు చేశారు భారత పౌరులందరికీ సమన్యాయం ఆర్థిక రాజకీయ సమానత్వం కోసం అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని ఆయన



వ్యాఖ్యానించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచందర్, వెంకట దాస్, శ్రీనివాస్, రాఘవేందర్, నవీన్, నజీర్ గౌడ్, జమీల్, యాదయ్య, విజయ్ కుమార్, భాస్కర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 20):
మండల పరిధిలోని బాస్పల్లి గ్రామంలో బుధవారం మధ్యాహ్నం పులి నర్సమ్మ అనారోగ్యంతొ మరణించిన విషయం తెలుసుకొని ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడైన మాజీ సర్పంచ్ తలారి అనంతయ్య, అతని అనుచరులు ద్వారా బాధిత కుటుంబానికి రూ. 5000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సంద ర్భంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులైన మల్లారెడ్డి, తలారి వెంకటయ్య, హనుమంత్ రెడ్డి, టి. వెంకటయ్య, కె. రామకృష్ణ, ఇ. అనంతయ్య, రాజు, హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

### మల్కాపూర్ పాఠశాలలో విద్యార్థులకు

# పాఠ్యపుస్తకాలు పంపిణీ

### : హెచ్ఎం వైద్యనాథ్



మల్కాపూర్లో విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, హె చ్ఎం వైద్యనాథ్

తాండూ రూరల్, మేజర్‌న్యూస్ (జూన్ 20): విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలను అదిరోహించాలని మల్కాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం వైద్యనాథ్ పేర్కొన్నారు. గురువారం పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. విద్యార్థుల కోసం ప్రభు త్వం మౌలిక సదుపాయలు కల్పిస్తుం దని అన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని కోరారు. –వచ్చే విద్యా సంవత్సరం ఉపాధ్యాయుల సమిష్టి కృషితో మెరుగైన ఫలితాలు సాధించేందుకు తనవంతు కృషి చేస్తామన్నారు. పాఠ శాలలో విద్యార్థులు నిరంతరం చదువుకునే విధంగా పర్యవేక్షించి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామన్నా రు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, విద్యాకమిటీ మాజీ చైర్మన్ హలవుద్దీన్, మాజీ ఉపసర్పంచ్ కాశీనాథ్, మహేందర్రె డి, కిష్టప్ప, అమ్మ ఆదరణ కమిటీ ప్రతినిధి కురువలక్ష్మి, ఉపాధ్యాయులు మోహన్, మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### సీఐటీయు నాయకులు




తాండూరు రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 20):
వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తాండూరు మండలంలో సీసీఐ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జనరల్ బాడీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిఐ కాంటాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శరణప్ప ఆధ్వర్యంలో సిఐటియు సంఘం లో జాయిన్ అయ్యారు. కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ అందరు ఏఐటీయూసీ నుండి సిఐటియు అనుబంధంగా సీసీఐ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ గా మార్చరు.ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి భూపాల్ మాట్లాడుతూ... సీసీఐ కంపెనీలో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న సీనియర్ కార్మికులను కనీస వేతనం పెంచాలని పర్మినెంట్ చేయాలని కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. కనీస సౌకర్యాలు కాంట్రాక్టు కార్మికులకు క్యాంటీన్ సౌకర్యము యూనిఫామ్స్ కల్పించాలన్నారు. ప్రమాద భీమా సౌకర్యం ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సీఐటీయు ఆధ్వర్యంలో నుండి ప్రభుత్వం నుండి రావలసిన అన్ని సౌకర్యాలు కార్మికులకు కల్పించే విధంగా పోరాడుతామంటూ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు వికారాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మైపాల్ రామకృష్ణ, ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్, చంద్రయ్య, సీసీఐ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ మహాదేవ్, రాథోడ్, శివప్ప, ప్రదీప్ కుమార్ బాలకృష్ణ రాహుల్ గోపాల్ లలితమ్మ నాగేందర్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు నియంత్రణ చట్టం వెంటనే అమలు చేయాలి : ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సాయిచరణ్



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (జూన్ 20): ఫీజు నియంత్రణ చట్టం వెంటనే అమలు చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సాయి చరణ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్ల తెలంగాణ లో ప్రభుత్వం మాత్రమే మారింది కానీ విద్యార్థుల సమస్యలు ఏమాత్రం మారలేదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులకు కూడా నోచుకోవడం లేదని అన్నారు. ప్రైవేటు మరియు కార్పొరేట్ పాఠశాలలో ఫీజులు ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నారని వీటన్నిటిని అరికట్టాలని తెలిపారు. అనంతరం వారు చేసిన డిమాండ్లలో మొదటిది ప్రైవేటు కార్పొరేట్ ఇంటర్నేషనల్ పాఠశాలలో అక్రమంగా లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాల పైన కఠినమైన చర్యలు తీసుకోవాల. 2 ఫీజు నియంత్రణ చట్టం వెంటనే అమలు చేయాలి. 3 నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో పుస్తకాలు యూనిఫారంలు అమ్ముతున్న యాజమాన్యాల పైన కఠిన చర్యలు తీసుకోవాలి. 4 ప్రభుత్వ గుర్తింపు మరియు నిబంధనలను పాటించని ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి. 5 ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలి. 6 వెంటనే డీఈవో ఎంఈఓ అధికారులను నియమించాలి. 7 ప్రభుత్వ పాఠశాలల్లో పెడుతున్న మధ్యాహ్న భోజనం లో జరుగుతున్న అవకతవకల పైన విచారణ జరిపి నాణ్యతలేని ఆహారాన్ని అందిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి, నాణ్యమైన ఆహారాన్ని అందించాలి. 8 మెగా డీఎస్సీ ద్వారా 24 వేలకు పైగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలి. 9 ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్ మరియు స్కావెంజర్లను విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పయ్యంశెట్టి జగదీష్, వీర పట్నం ఏబీవీపీ నగర కార్యదర్శి రుద్రపాల మహేందర్, మైలారం పవన్, నవీన్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై పేరుకుపోయిన చెత్త తొలగింపుకు ప్రత్యేక శ్రద్ధ



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 20):జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి శ్రీరామ కాలనీలో రోడ్లపై పేరుకుపోయిన చెత్తను తొలగించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించారు జల్ పల్లి కాంగ్రెస్ నాయకులు నవీన్ గౌడ్.శ్రీరామ కాలనీలో గత కొన్ని వారాలుగా చెత్త పేరుకుపోయి దుర్వాసన చెందుతుందని కాలనీ ప్రజలు కాంగ్రెస్ నాయకులకు తెలుపగా,ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి,మేనేజర్ నిర్మలకు తెలిపారన్నారు.స్పందించిన కమిషనర్ వెంటనే చెత్తను తొలగించాలని సిబ్బందికి సూచించారు.గురువారం జెసిబి, ట్రాలీని పంపించి కాలనీలో పేరుకుపోయిన చెత్తను తొలగించారన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో గత కొన్ని వారాలుగా మున్సిపల్ సిబ్బంది చెత్తను తొలగించకపోవడంతో రోడ్లపై చెత్త పేరుకు పోయిందన్నారు. దీంతో కాలనీలో నివసించే ప్రజలకు దుర్వాసన చెందుతుందని సమాచారం అందుకొని,మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆమె స్పందించి ట్రాక్టర్లు,జెసిబి ఏర్పాటు చేయించి చెత్తను ఎత్తి వేయించారన్నారు.చెత్త తొలగించడంలో ప్రత్యేక చర్యలు తీసుకున్న కమిషనర్ వాణి రెడ్డికి,మేనేజర్ నిర్మలాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కాంగ్రెస్ నాయకులు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

## – షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 20) : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని గంట్లవెల్లి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్ని వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నీరుగార్చిందని, తమ ప్రభుత్వం విద్యకు పెద్దపీఠ వేస్తుందని వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, వారికి ఉన్నత చదువులు చదివించాలన్నారు. విద్యతోనే గ్రామాలు అభివృద్ధితో పాటు రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయని తెలిపారు. అదేవిధంగా చదువుతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం లభిస్తుందని, విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాక్షించారు. అనంతరం చిన్నారులకు జడ్పీటీసీతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అక్షరభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, ఎంఈఓ శంకర్ రాథోడ్ గ్రామ మాజీ సర్పంచ్ యాదమ్మ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, షాద్‌నగర్ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, నాయకులు చెంది తిరుపతి రెడ్డి, ఖదీర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగులను నివారించి చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడుదాం

## – ఎమ్మెల్సీ నగారకుంట నవీన్‌కుమార్‌రెడ్డి





కొత్తూర్, మేజర్‌న్యూస్ (జూన్ 20): నులిపురుగులను నివారించి చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడాలని మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు నగారకుంట నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. నులిపురుగులతో రక్తహీనతకు గురై చిన్నారులు ఆరోగ్యంగా ఎదగలేక ఇబ్బందులు పడతారని ఆయన పేర్కొన్నారు. జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవంలో భాగంగా గురువారం కొత్తూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నులిపురుగు నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి 1-19 యేండ్లలోపు విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను ఆయన లాంఛనంగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగుల నివారణ మాత్రలను తప్పకుండ వేసుకోవాలన్నారు. నులి పురుగుల బారిన పడిన పిల్లలు పోషకాహారలోపం, రక్తహీనతలతో బాధపడుతుంటారన్నారని ఎమ్మెల్సీ వివరించారు. నులిపురుగులతో చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధి మందగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరికిషన్, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్‌యాదవ్, జడ్‌పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు అంగూర్ నాయక్, కౌన్సిలర్లు చంద్రకళ రాజేందర్ గౌడ్, కోస్గి శ్రీనివాస్, సోమ్లా నాయక్, మాదారం నర్సింహ్మాగౌడ్, బ్యాగరి యాదయ్య, ఎంపిటిసిలు రాజేందర్‌గౌడ్, జంగగళ్ళ కృష్ణయ్య, మాజీ సర్పంచ్ బ్యాగరి సత్తయ్య, బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి, గోవింద్ రెడ్డి, లక్ష్మణ్ నాయక్, సిటీ కేబుల్ వెంకటేష్,, నర్సింహ్మా, భాస్కర్‌గౌడ్, శివచారి, సాగర్, తుప్పర రవి, అనిల్, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

## కేశంపేట జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి





కేశంపేట్,మేజర్ న్యూస్ (జూన్ 20): పోషకాహార స్థితి విద్య జీవన నాణ్యతను దేశంలో ప్రతి బిడ్డను నులిపురుగుల రహితంగా మార్చటానికి ఈ కార్యక్రమం అని కేశంపేట్ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. కేశంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు గురువారం నాడు అందించారు. మాట్లాడుతూ... జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం(%చీణణ%) ప్రతి సంవత్సరం రెండు %చీణణ% రౌండ్ల ద్వారా దేశంలోని ప్రతి బిడ్డను పురుగుల రహితంగా మార్చడానికి ఈ దినోత్సవం పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాల ప్లాట్ఫారమ్ల ద్వారా వారి మొత్తం ఆరోగ్యం, పోషకాహార స్థితి, విద్య మరియు జీవన నాణ్యతను మెరుగుపరచడానికి నులిపురుగుల నిర్మూలన దినోత్సవం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కేశంపేట్ మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిఖిత , స్థానిక ఇంచార్జ్ ఎంపీడీవో, ఎంపీఓ, ఉన్నత పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, హాస్పటల్ సిబ్బంది, ఏఎన్ఎం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలి

## ఏబీవీపీ వీరపట్న నాయకులు మైలారం పవన్




ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (జూన్ 20): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని ఏబీవీపీ వీరపట్నం నాయకులు మైలారం పవన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంస్థలు ప్రారం భమైనప్పటికిని విద్యాశాఖ కు మంత్రిని నియమించకపోవడం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన చేతగానితనం అని అన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖకు మంత్రిని నియమించాలని కోరారు. ఎన్నికల్లో కల్లబొల్లి కబుర్లు, మోసపూరితమైన వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. విద్యార్థులకు దిశా నిర్దేశం చేయాల్సిన ఆ శాఖకు మంత్రి లేకపోవడం వల్ల సమయానుకూలంగా నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారని వెల్లడించారు. రానున్న రోజుల్లో అన్ని పరీక్షలు నిర్వహించడంతోపాటు పలు రాష్ట్ర, జాతీయస్థాయి ప్రవేశ పరీక్షలను పటిష్టంగా నిర్వహించాల్సి ఉంది అన్నారు. ఇందుకు అనుగుణంగా విద్యాశాఖకు తక్షణమే మంత్రి నియమించి ఆ సమస్యలు పరిష్కరించాలని కోరారు.



గండిపేట్, మేజర్ న్యూస్ (జూన్ 20):ఉప్పుగూడ తానాజీ నగర్ పద్మశాలి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ అధ్యక్షుని ఎన్నిక కమిటీ సభ్యులు బుధ వారం నిర్వహించారు. పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గుర్రం అంజ నేయులు, ప్రధాన కార్యదర్శిగా మస్న సత్యనారాయణ, కోశాధికారిగా వనం మహేందర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలి సంక్షేమ సంఘం అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తామని వెల్లడించారు. పద్మశాలి కులస్తుల కు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. తమను ఎన్నుకున్న కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంక్షేమ సంఘం సభ్యులు మరియు పద్మశాలి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.